RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 06 బుధవారం సంపుటి : 29 సంచిక : 180



## తాతి రెడ్డి రంగారెడ్డిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

2లో

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డ్స్ ను అభినందించిన ఎస్పీ ఏ.ఆర్. దామోదర్



అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 5 ): జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్, ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించారు. ఈ పరీక్షలో 8 మంది సివిల్, ఒకరు ఏపీఎస్పీ విభాగాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారందరిని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్,ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని , హోంగార్డ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. హోంగార్డ్స్ గా విధులు నిర్వహిస్తూనే చదువు కొనసాగించడం, పరీక్షల కోసం సన్నద్ధం కావడం సులభమైన విషయం కాదని, అయినా కూడా వారు చూపిన ఆత్మవిశ్వాసం,పట్టుదల యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఉద్యోగం లోకి వచ్చిన తర్వాత కూడా అదే ఆదర్శాన్ని కొనసాగిస్తూ, నియమ నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలన్నారు. అలాగే నేటి పోలీస్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం కూడా చాలా కీలకం కావడంతో,అందులో నైపుణ్యం పెంచుకోవాలని.ఇతర హోంగార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని,

2లో

# వివాదాస్పద భూమి వద్ద అలజడి




**- చీకట్లో పోలీసులు ఎంట్రీ**

**- పి.నాగులవరంలో టెన్షన్ టెన్షన్**

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 05): మండలంలోని పెద్ద నాగులవరం వద్ద మంగళవారం రాత్రి పోలీసులు వివాదాస్పద భూమి వద్దకు రావడం ఆ గ్రామంలో అలజడి రేపింది. గ్రామానికి చెందిన కొందరు ఒక ప్రైవేట్ వెంచర్ వద్ద గుంపుగా ఉన్నారని తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లారు.రాత్రిపూట ఇక్కడ ఏం చేస్తున్నారంటూ వారిని పంపించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. నిజానికి గ్రామానికి చెందిన మంగమ్మ అనే మహిళ భూమిని, మార్కాపురం పట్టణానికి సంబంధించిన ఒక వ్యక్తి ఆక్రమించుకున్నట్లు దానిపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపినట్లు పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంచర్ కంచెను కూడా రెవిన్యూ అధికారులు

2లో

# పి 4 పథకం విజయవంతం లో అధికారులు... ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలి





**- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు**

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 5) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న పీ - 4 పథకంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, శాసనసభ్యులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ విషయంలో ప్రతి నియోజకవర్గానికి, ఎమ్మెల్యేకి వారాంతపు రేటింగ్ ఇస్తానని చెప్పారు. ఈ పథకం అమలు ద్వారా సమాజంలో వస్తున్న మార్పును ప్రతి మూడు నెలలకు ఒకసారి మదింపు చేయిస్తానని ప్రకటించారు. తాను కూడా 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక హ్యాండ్ బుక్కు ను ముద్రించిందన్నారు. మార్గదర్శకులకు ఉన్న అపోహలను తొలగించేలా సమగ్ర వివరాలను ఇందులో పొందుపరిచినట్లు చెప్పారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చేలా మార్గదర్శకులలో ప్రేరణ నింపాలన్నారు. అయితే ఈ విషయంలో ఎలాంటి నిర్బంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈనెల 15వ తేదీ నాటికి మార్గదర్శకులను పూర్తిస్థాయిలో గుర్తించి, 19వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లో చేపట్టిన చర్యలను వివరించగా ముఖ్యమంత్రి అభినందించారు. వారు చేసిన సూచనలను ఆయన పరిగణనలోకి తీసుకున్నారు. అనంతరం,అధికారులతో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ ప్రత్యేకంగా చర్చించారు. జిల్లాలో మొత్తం 74,911 బంగారు కుటుంబాలను గుర్తించగా, 6350 మార్గదర్శకులను 37389 కుటుంబాలకు అనుసంధానం చేశామన్నారు. మిగతా బంగారు కుటుంబాల కోసం మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని చెప్పారు.
ఈ సమావేశంలో జెసి ఆర్ గోపాలకృష్ణ మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ బి.చిన ఓబులేసు,జడ్పీ సీఈవో చిరంజీవి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కొండపి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, సిపిఓ స్వరూప రాణి, ఇతర పాల్గొన్నారు.

## తాతి రెడ్డి రంగారెడ్డిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

**మొదటి పేజి తరువాయి ...**

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్5):మీర్జాపేటలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రిటైర్డ్ టీచర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు తాతిరెడ్డి రంగారెడ్డికి కంటి చికిత్స చేయించుకొని వారి స్వగృహములో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్న వెంకట రాంబాబు పరామర్శించడం జరిగింది.వీరి వెంట ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దేవి రెడ్డి రమేష్ రెడ్డి, సర్పంచి రామిరెడ్డి, మజి మాజీ సర్పంచ్ తాతిరెడ్డి మల్లారెడ్డి , వైసిపి నాయకులు దేవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శేషయ్య, కుందురు కృష్ణారెడ్డి లు ఉన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డ్స్ ను అభినందించిన ఎస్పీ ఏ.ఆర్. దామోదర్

**మొదటి పేజి తరువాయి ...**

నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించాలన్నారు. ఉద్యోగాలు సాధించిన 9 మంది అభ్యర్థులు, తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడంలో సహాయపడిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్ ఐ సీతారామి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# వివాదాస్పద భూమి వద్ద అలజడి

**మొదటి పేజి తరువాయి ...**

తొలగించారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మంగమ్మ కు అనుకూలమైన వ్యక్తులు అక్కడికి వెళ్లి ఉండగా, పోలీసులు అక్కడికి రంగ ప్రవేశం చేయడం కాస్తా ఆశ్చర్యం కలిగించే విషయం.గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు వచ్చి మమ్మల్ని అక్కడి నుంచి బయటికి పంపించారంటూచెబుతుండడం విశేషం. ఇక ఈ భూమి వివాదాస్పద వ్యవహారంలో కీలకపాత్ర దారి అయిన గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎక్కడున్నాడంటూ గ్రామస్తులు ఆరా తీస్తున్న వైనం గమనించాల్సిన విషయం. మొత్తం మీద నాగులవరం లో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని, అసైన్డ్ భూమి ఆక్రమించుకొని, ప్రైవేటు వ్యక్తుల భూములను కూడా ఆక్రమించుకున్న వ్యక్తి గ్రామంలో వివాదాలకు కారకుడు కావడం గమనించొచ్చు. మరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నాగులవరం భూముల వ్యవహారంలో ఎలా జోక్యం చేసుకోబోతున్నారు? ఎవరికి న్యాయం చేయబోతున్నారు? వేచి చూడాల్సిందే.!








# విత్తన శుద్ధిపై ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్5): ఆత్మ ఒంగోలు వారి సౌజన్యంతో గజ్జలకొండ గ్రామంలో మార్కాపురం మండల వ్యవసాయాధికారిని కే.బుజ్జి బాయ్ పప్పు ధాన్యాలు అయినటువంటి పెసర, కంది, మినుము, సెనగ విత్తనాల విత్తన శుద్ధిని డెమో ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.1 కేజీ విత్తనాలకి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి ని కలిపి విత్తన శుద్ధి చేయడం ద్వారా పంట తొలి దశలో ఎండు తెగులు రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా 1 కేజీ ట్రైకోడెర్మాను 100 కేజీల పశువుల ఎరువు, 10 కేజీ ల వేప చెక్కతో కలిపి భూమిలో వేయడం వల్ల భూమి ద్వారా సంక్రమించే చీడపీడలను అరికట్టవచ్చని తెలియజేశారు. రసాయన మందులు అయినటువంటి ఇమిడాక్లోప్రిడ్, మోనోక్రోటోపాస్ 1 కేజీ విత్తనానికి 3గ్రామ్స్ చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా రైజోబియంతో విత్తన శుద్ధి చేసుకోవడం వలన నత్రజని స్థిరీకరణ అధికంగా జరుగుతుంది.దీని వలన తర్వాత వేసే పంటకు కూడా ఈ నత్రజని ఉపయోగపడుతుందని తెలియజేశారు. కావున రైతులు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి అని తెలియజేశారు. కొన్ని రకాల శిలీంద్ర వ్యాధుల నుండి పంటను రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ అయినా వాణి విత్తన శుద్ధి వల్ల కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటాం




అదనపు చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి ప్రజా సంఘాల నిరసన

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్5): సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ పేదల జేబులకు చిల్లుపెట్టే స్మార్ట్ మీటర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల ప్రచార సందర్భంగా రైతులకు,ప్రజలకు వ్యాపారస్తులకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని,బాదుడే బాదుడు కార్యక్రమం సందర్భంగా పిలుపునివ్వడం జరిగిందని, మాటలను నమ్మిన రాష్ట్ర ప్రజలందరూ అధికారాన్ని కట్టబెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అదానికి లబ్ధి చేకూర్చడానికి మోడీ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడం జరుగుచున్నదని, అన్నారు. 2023-2024 సంవత్సరాలకి గాను వాడుకున్న విద్యుత్తుపై 15,485 వేల కోట్లు రూపాయలను ప్రజల పై అదనపు భారం మోపింది, అదేవిధంగా ప్రతి నెల వాడుతున్న విద్యుత్ పై సర్దుబాటు చార్జీలు విధించవచ్చని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చింది.అదే విధంగా గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ ప్రభుత్వం వసూలు చేసిన విద్యుత్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం కాలంలోనే దాదాపుగా 27 వేల కోట్ల రూపాయలను వసూలు చేసి ప్రజలు, వ్యాపారస్తులు మోయలేని భారాలను మోపి వారిని నట్టేట ముంచే విధంగా చర్యలు చేపడుతున్నారని ,ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం మీసమస్య మాబాధ్యత, అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, స్మార్ట్ మీటర్లు బిగించడం సమస్య కాదా, కార్మికులు వలసలు వెళ్లిపోవడం సమస్య కాదా, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు సమస్య కాదా, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం సమస్య కాదా,పెండింగ్ లో ఉన్న గృహాల బిల్లుల చెల్లింపు సమస్య కాదా, టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి కాకపోవడం, సమస్య కాదా, ఇలా అనేక రకాల సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని ఇటువంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, ఆదాని సేకి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రైవేటు పరం చేసేసంస్కరణలు మానుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, సిఐ టి యు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, పి రూబెన్ , జి హరి కృష్ణ, సలాం ఖాన్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏడుకొండలు, ప్రసాద్, రజక వృత్తి దారుల సంఘం నాయకులు పొదిలి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## తర్లుపాడు లో తల్లిపాల వారోత్సవాలు



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్5): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల బి సి కాలనీలో గల అంగన్వాడీ కేంద్రం లో మార్కాపురం ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి అధ్యక్షతన తల్లి పాల వారోత్సవాలు ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని తెలిపారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు.ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ లలిత, నాస రమ్మాసత్యనారాయణమ్మ, పద్మావతి, అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 14 వరకు పంట భీమా గడువు పొడిగింపు



### వ్యవసాయ అధికారిణి నీరజ

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు5):మండలంలోని కోలుకుల, గొల్లవిడిపి గ్రావాలలోని గ్రామ రైతు సేవ కేంద్రలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతులతో కలిసి సాగు చేస్తున్న పత్తి,మొక్కజొన్న, మినుము పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించారు.ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున సస్య రక్షణ చర్యలలో భాగంగా వేపనూనె 2.5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి ప్రొఫెనోఫాస్ 2.5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిని కలిపి మార్చి,మార్చి రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కె.నీరజ మాట్లాడుతూ ఈ పంట నమోదు నందు పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పక నమోదు చేయించుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వ అందించి పథకాలు పొందడానికి అర్హులు అని తెలిపారు. కంది,మొక్కజొన్న,పత్తి పంటలలో యాజమాన్య పద్ధతులు, పురుగుమందుల పిచికారి సమయంలో మాస్క్, గ్లౌజులు,యాప్రాన్ మొదలగు వాటిని ధరించి తగు జాగ్రత్తల పాటించాలని తెలిపారు.అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఖరీఫ్ 2025 సంవత్సరానికి పంట బీమా ప్రీమియం చెల్లింపు గడువు ఆగస్టు 14 వరకు పొడిగించినట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ పొట్టయ్య,విఆర్వో రాంబాబు,రైతు సేవ కేంద్రం సిబ్బంది అంజి నాయక్,ప్రశాంత్ నాయక్, రైతులు పాల్గొనారు.

## పంటల భీమా గడువు పెంపును రైతులు సద్వినియోగం చేసుకోవాలి



అగ్నిన్యూస్,పొదిలి(ఆగస్ట్5):పంట భీమా గడుపు పెంపును రైతులు సద్వినియోగం చేస్కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవ రెడ్డి శ్రీనివాస రెడ్డి కోరారు. మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వేసినటువంటి పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకొవాలన్నారు. పంట భీమా గడువును జూలై 31 నుండి ఆగష్టు 14 వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి భూమి వివరాలు ఆన్లైన్ సాగు ధ్రువీకరణ పత్రం లో నమోదు చేయించుకొని ఆ తరువాత రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి 430,సజ్జ 156, వరి పంటకు 860,మిరప పంట 4500, చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించు కోవాలని తెలియజేశారు. కౌలుకు సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలియచేసారు.పంట సాఇు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని కౌలు కార్డు ఉపయోగాలు ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయం లలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికిఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుంది అని వివరించారు. ఉద్యాన శాఖ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ కూరగాయలు సాగు చేస్తున్న రైతులు కి హెక్టారు కి 24,000 రూపాయలు మరియు పూల సాగు హెక్టారు కీ 20,000 రూపాయలు అలాగే పండ్ల తోటలకి 40 శాతం రాయితీ లభిస్తుందిని రెండు సంవత్సరాలు మెయింటెనెన్స్ ఇవ్వడం జరుగుతుందిఅని అన్నారు. ఒక హెక్టారు లో మామిడి 30,000, జామ 48,000, బత్తాయి, నిమ్మ, దానిమ్మ 30,000, బొప్పాయి 18,000, నీటి కుంటలు 20 20 3 మీటర్స్ సైజు కీ 75,000 రాయితీ లభిస్తుందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గురుబ్రహ్మం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గొడి రాఘవ రెడ్డిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్5): పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ బజార్ నందు రాజుపాలెం గ్రామ ఎంపీటీసీ సభ్యులు గొడి రాఘవరెడ్డి ప్రమాదవశాత్తు కాలికి శస్త్రచికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పరామర్శించడం జరిగింది. ఈయన వెంట పలువురు స్థానిక వైకాపా నాయకులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# టీ తాగుతూ మాట్లాడుకుందాం.




## - తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు... కొల్లి చెంచి రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 5): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్య నారాయణ పిలుపు మేరకు మంగళవారం ఆర్ అండ్ బి కార్యాలయం యందు రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఏ.పీ.జి.ఈ.ఏ మార్కాపురం తాలూకా అధ్యక్షులు కొల్లి చెంచిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన తోటి సహోద్యోగులతో చర్చలో భాగంగా, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై, మరియు ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రావలసిన డి.ఏ, పి.ఆర్.సి మొదలైన ఆర్థిక ప్రయోజనాల గురించి, వివిధ శాఖలలో జరిగిన బదిలీల గురించి చర్చించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమంలో సెక్రటరీ బండి. వెంకటేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షులు రమణా రెడ్డి, ట్రెజరరీ బుడే సాహెబ్, తాలూకా ఉపాధ్యక్షులు కోమలి, శేఖర్ , కార్యవర్గ సభ్యులు, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# కండక్టర్ సూర మోహన్ రెడ్డి పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్5): పట్టణంలోని రాచర్ల రోడ్ లోగల కండక్టర్ సూర మోహన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పరామర్శించడం జరిగింది. ఈయన వెంట నాయకులు నరసింహ రెడ్డి తదితరులు ఉన్నారు.

# 40 మంది కి వెట్టిచాకిరీ నుండి విముక్తి



అగ్నిన్యూస్,ఒంగోలు(ఆగస్ట్5): టంగుటూరు మండలంలోని రెండు రొయ్యల పరిశ్రమలలో వెట్టి చాకిరీ చేస్తున్న 40 మంది ఒడిశా, చత్తీస్గఢ్ రాష్ట్ర వాసులకు జిల్లా అధికారులు విముక్తి కల్పించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో వారికి రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. పనిచేసిన కాలానికి చట్ట ప్రకారం వారికి రావాల్సిన నగదును ఇప్పించడంతో పాటు ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించి బాధితులను వారి స్వస్థలాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన వివరాలను ఒంగోలు ఆర్డిఓ కె.లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు. ఒడిశా నుంచి 17 మంది, చత్తీస్గడ్ నుంచి 27 మంది వచ్చి టంగుటూరు మండలంలోని రెండు రొయ్యల పరిశ్రమలలో పనిచేస్తున్నట్లు చెప్పారు. తమ జిల్లా ప్రజలు ఇక్కడ వెట్టి చాకిరీ చేస్తున్నారని ఛత్తీస్ గడ్ లోని బస్తర్ జిల్లా కలెక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ అధికారులు ఈ బాధితులను సోమవారం రక్షించినట్లు తెలిపారు. ఒక మధ్యవర్తి మాయమాటలు చెప్పి తమను ఈ వెట్టి చాకిరీ ఊబిలోకి దించారని, తమకు సరైన వసతిగానీ, ఆహారంగానీ, చేసిన పనికి డబ్బులు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని బాధితులు చెప్పినట్లు ఆర్డిఓ వివరించారు. బాధితులలో మైనర్లు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో సదరు పరిశ్రమలపై వెట్టి చాకిరీ నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, కనీస వేతన చట్టాల కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి బస్తర్ జిల్లా నుంచి వచ్చిన అధికారులతో వారి స్వస్థలాలకు పంపుతున్నట్లు తెలిపారు.రిలీఫ్ సర్టిఫికెట్లు అందజేసిన కార్యక్రమంలో ఆర్డీవోతో పాటు ఐ.సి.డి.ఎస్. పి.డి. సువర్ణ, కార్మిక శాఖ సహాయ కమిషనర్ ( కందుకూరు పరిధి) ఎం.కోటేశ్వరరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, టంగుటూరు తహసిల్దార్ ఆంజనేయులు, డిసిపిఓ దినేష్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సునీల్ కుమార్ (సార్డ్స్ ), శ్యామ్ (ఐజేయం), తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ ) విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

## ఎంఈఓ ఆంజనేయులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్5): స్థానిక నాన్ భవిత కేంద్రం నందు మంగళవారం నిర్వహించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి కార్యక్రమమును ఎంఈఓ ఆంజనేయులు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపులకు మండలంలోని అన్ని పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యేలా ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి హాజరైన దివ్యంగా విద్యార్థులకు ఫిజియోథెరపీ డాక్టర్ అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించి ఇంటి వద్ద క్రమం తప్పకుండా వారు చేయవలసిన పద్ధతులను వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం సర్వే పల్లి రాధ కృష్ణ విద్యార్ధి మిత్ర కిట్లు తీసుకున్న విద్యార్థులు చే బయోమెట్రిక్ వేయించారు. ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని మండలంలోని హెచ్ యం లను ఆదేశించారు. తర్వాత రాగి జావా పంపిణీ పరిశీలించి జావలో ఐరన్ లాంటి పోషకాలు ఉంటాయని విద్యార్థులు అందరూ తీసుకునే లా ప్రోత్సహించాలని హెచ్ యం లను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ప్రసాద్ , నాగరాణి ఐఆర్టి సురేష్, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :




# అరటి సాగులో సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్5): మండలం బురుజుపల్లి లో ఆత్మ వారి ఆధ్వర్యంలో ఉద్యాన రైతులకు అరటి సాగులో సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన అసోసియేట్ డీన్ ఉద్యాన కళాశాల, చినలత్రపీ, కందుకూరు సి వి విజయ భాస్కర్ మాట్లాడుతూ సిగతోక ఆకు మచ్చ తెగులు గురుంచి వివరించారు.అరటిలో ముఖ్యంగా సిగటోకా ఆకు మచ్చ తెగులు ఎక్కువగా విస్తరిస్తోంది అన్నారు.ఈ తెగులు అన్ని కాలాల్లోనూ పంటను ఆశిస్తుంది.ముఖ్యంగా వర్షాకాలంలో అంటే జూన్ నుండి నవంబర్ నెలల వరకు దీని తీవ్రత ఎక్కువగా ఉంటుందనీ, తెగులు లక్షణాలు చూసుకున్నట్లయితే ఆకుపై మొదటగా చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. క్రమేపి ఇవి పెద్దగా మారి బూడిద రంగులోకి మారతాయనీ తెలిపారు.నిర్వహణకు సూచనలు చేస్తూ తోటలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ,తోటను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలనీ తెలిపారు.అలాగే సిఫారసు చేసిన మోతాదులో ఎరువు వాడాలనీ,వర్ష కాలం ప్రారంభం ముందు తెగులు ఎక్కువగా సోకే రకాలపై మాంకోజెబ్ 2.5 గ్రాముల మందును 1 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలనీ తెలిపారు.వర్ష కాలం లో తెగులు వ్యాప్తి పెరుగుచున్నచో ప్రాపికనోజోల్ 1మి.లీ లీటర్ నీటికి కలిపి 2-3 సార్లు 20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలనీ ఈ విధంగా అరటితోటను సిగటోకా తెగుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు.ఉద్యాన శాఖ అధికారి శ్వేత మాట్లాడుతూ అరటి పండు పరిమాణం, నాణ్యత పెంచుటకు గెలల లోని ఆఖరి హస్తం విచ్చుకున్న 5 వ రోజు, 15 వ రోజు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పోచికారి చేయాలి అన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్య ను సత్కరించిన బీసీ సంఘాల నాయకులు కొండయ్య



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్5): గిద్దలూరు మార్కెట్ యార్డ్ కార్యాలయం లో మంగళవారం సాయంత్రం చైర్మన్ బైలడుగు బాలయ్య ను బీసీసంఘాల నాయకులు కేవీయస్ కొండయ్య శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది కే. రవి ప్రకాష్ బాబు, వైశ్య ప్రముఖుడు చీతీరాల రవీంద్ర కుమార్ పాల్గొనడం జరిగింది.



RK అగ్నిన్యూస్ The Power Of Truth
06 బుధవారం , ఆగష్టు 2025

# వైఎస్సార్సీపీ మండలం పార్టీ కమిటీ నియామకం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (ఆగస్ట్5): వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం శాసనసభ్యులు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో యర్రగొండపాలెం మండలం పార్టీ కమిటీ నియమించడమైనది.యర్రగొండపాలెం మండలం కమిటీ లో భాగము లో ఉస్మాన్ భాష టి యు సి విభాగం అధ్యక్షుడు నియమించడం జరిగింది.ఈ సందర్భంగా తనకు ఎర్రగొండపాలెం మండలం కమిటీ విభాగం లో పదవి ఇచ్చినందుకు మన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు, ఎర్రగొండపాలెం మండలం వైసిపి నాయకులు. కార్యకర్తలు ముస్లిం పెద్దలకు స్నేహితులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# విత్తన మొక్క జొన్న రైతులు ఒప్పంద పత్రాలు తీసుకోవాలి

## ఏ డి ఏ డి.బాలాజీ నాయక్

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్ట్5):ఈ సంవత్సరం ఖరీఫ్ పంట కాలంలో మొక్క జొన్న విత్తనాలు ఉత్పత్తి చేసే ప్రతి రైతు కంపెనీ లతో ఒప్పందం చేసుకొని అగ్రిమెంట్ కాపీ తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ కోరారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బి. చెర్లోపల్లి గ్రామ రైతు లతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ మండలం లో సుమారు 250 ఎకరాల్లో పలు కంపెనీ ల మొక్క జొన్న విత్తనోత్పత్తి కోసం నాటారని రైతులు తప్పని సరిగా వారితో ఒప్పందం చేసుకొని అగ్రిమెంట్ కాపీ తీస్కొని భద్ర పరచుకోవాలని కోరారు. లేనిచో భవిష్యత్ లో వచ్చే పరిణామాలకి వారే పూర్తి భాద్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. తక్కువ కాలం లోనే ఎక్కువ దిగుబడి, ఎక్కువ ధర ఇస్తామని నోటి మాటలను నమ్మవద్దని, ఏ విషయమైనా అగ్రిమెంట్ బాండ్ లో వ్రాత పూర్వకంగా ఇవ్వాలని కంపెనీ వాళ్ళతో మాట్లాడు కోవాలని సూచించారు.కంపెనీ వారు ఇచ్చే పురుగు మందుల విషయం లో ఏమైనా అనుమానం ఉన్నట్టయితే వ్యవసాయ అధికారి కి వ్రాత పూర్వకంగా తెలపాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి నంద్యాల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత కల్గిన ప్రతి రైతు కుటుంబానికి రూ. 20,000 లు మూడు విడతల్లో ఇస్తారని, మొదటి విడత గా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత రైతు బ్యాంకు ఖాతాకీ 5000, కేంద్రం 2000 జమ చేసారని చెప్పారు.ఇంకా ఎవరికినా జమ కాని వారు ఉంటే ఒక వారం రోజుల తర్వాత మీ గ్రామము లోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి సంబంధిత పత్రాలని అందజేసి గ్రీవెన్స్ మాడ్యూల్ లో నమోదు చేయించు కోవాలని చెప్పారు.విత్తన శుద్ధి చేస్కునే విధానం గురించి ఏ ఈ ఓ సునీల్ నాయక్ వివరించారు.తర్వాత సాగులో వున్న మొక్క జొన్న పొలాల్ని రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది రవి, శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు.



# ప్రభుత్వ ఉద్యోగుల టీ కబుర్లు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్5): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గిద్దలూరు తాలూకా కార్యాలయంలో రండి -టీ... తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమమును తాలూకా అధ్యక్షులు అయిన వై పి రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిరంతరం పోరాట పటిమతో ఉద్యోగుల భవిష్యత్తు కొరకు రాజీ లేని పోరాటం చేస్తూ ఉద్యోగుల హక్కులే లక్ష్యంగా ఉద్యోగులకు బకాయిగా ఉన్న 30 వేల కోట్ల రూపాయలు, పి ఆర్ సి, ఐ ఆర్, డి ఏ సరెండర్ లీవ్స్ ఇటువంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ వద్దకు తీసుకెళ్లే ముందు ఉద్యోగ□లను చైతన్య పరచాలన్న సదుద్దేశంతో మన రాష్ట్ర అధ్యక్షులు కే ఆర్ సూర్యనారాయణ వీడియో ద్వారా తెలియజేశారని తెలిపారు. సదరు అంశాలను ఉద్యోగులు ఆలోచించి ఒక స్పష్టమైన పరిష్కారం వచ్చే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 2 2019 న గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ ఏర్పడిందని అప్పటి ప్రభుత్వం రెండు సంవత్సరమ ులు ప్రొబిషన్ కాలంలో 15 వేల జీతం ఇచ్చినదని. కానీ రెండు సంవత్సరాల తొమ్మిది నెలలకు రెగ్యులర్ చేసి 9 నెలల బకాయిలు ఇంతవరకు ఇవ్వలేదని ఇలాగే ఎన్నో సమస్యలు సచివాలయ వ్యవస్థలో ఉన్నాయని కావున మా సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి ఏ ఓ అగ్రికల్చర్, ఉపాధ్యక్షులు అరిగెల వెంకటరామయ్య, ఎస్ నారాయణ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, భాస్కరరావు ఆర్ ఐ గిద్దలూరు, రఫీ ట్రెజరీ డిపార్ట్మెంట్ , శశిధర్ గిద్దలూరు వార్డు అడ్మిన్, తాలూకాలోని వీఆర్వోలు , గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట పై గడ్డి మందు పిచికారి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



## - న్యాయం చేయాలని మహిళా రైతు వేడుకోలు

అగ్నిన్యూస్,అర్ధవీడు(ఆగస్ట్5): మండలంలోని గన్నేపల్లి గ్రామ సమీపంలోని పత్తి పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేయడం తో పంట దెబ్బతిన్నదని రైతు లక్ష్మీ ఈశ్వరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. 1.25 ఎకరా భూమిలో పత్తి పంట వేశానని తీరా పంట చేతికి వచ్చే సమయానికి గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేయడం వల్ల పంట కొంతమేరకు ఎండి పోయిందని బాధితురాలు తెలిపింది. పోలీసులకు ఫిర్యాదు చేశారని విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని రైతు లక్ష్మీశ్వరమ్మ పోలీసులను వేడుకుంటుంది.




RK అగ్నిన్యూస్ The Power Of Truth

06 బుధవారం , ఆగష్టు 2025

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని



## - తహసిల్దార్ కు వినతి పత్రం

అగ్నిన్యూస్,త్రిపురాంతకం(ఆగష్టు 05):త్రిపురాంతకం మండల విలేకరులు జర్నలిస్టుల రాష్ట్ర వ్యాప్త కోర్కెల దినం కార్యక్రమం నిర్వహించారు. త్రిపురాంతకం మండల తాహాసీల్దార్ వెంకటేశ్వర్లుకు మంగళవారం స్థానిక విలేకరులు పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీయు డబ్ల్యూజె రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. పాత అక్రెడిటేషన్ల గడువును ఇంకా ముందుకు పొడిగించకుండా,రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలి. వర్కింగ్ జర్నలిస్టుకు హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా ఉపయోగపడేలా,స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక నిర్దిష్టమైన పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలనీ, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని,విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలనీ కోరారు. ఈకార్యక్రమంలో త్రిపురాంతకం విలేకరులు శేషపిచయ్య, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)